RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

జనవరి: 13 సోమవారం సంపుటి : 29 సంచిక : 11

# భార్యను హత్య చేసిన భర్త



మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ మల్లికార్జున

అగ్నిన్యూస్,కంభం (జనవరి 12)

కంభం పట్టణంలోని సాధునియా వీధిలో దారుణం చోటుచేసుకుంది. శనివారం రాత్రి సమయంలో అనుమానంతో భర్త శివ రంగయ్య, భార్య అంజలిపై కర్రతో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడ్డ ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. తర్వాత నిందితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు. హత్య జరిగిన ప్రాంతాన్ని సీఐ మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ మల్లికార్జున తెలిపారు.

## త్రిపురాంతకం ఆలయాలను దర్శించుకున్న ఎంపీ మాగుంట తనయుడు రాఘవరెడ్డి



అగ్నిన్యూస్,త్రిపురాంతకం(జనవరి 12)

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు రాఘవరెడ్డి ఆదివారం ప్రఖ్యాత శ్రీమత్ బాల త్రిపురసుందరీ దేవి, త్రిపురాంతకేశ్వర ఆలయాలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీబాల త్రిపుర సుందరీదేవి అమ్మవారికి పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం అనంతరం అర్చకులు విశ్వనాథ శర్మ, అమ్మవారి దర్శనానంతరం ప్రసాదశర్మలు వేద ఆశీస్సులు అందించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. రామవరెడ్డి వెంట త్రిపురాంతకం మండల టీడీపీ నాయకులు ఉన్నారు.

## ఎకెవికె విద్యార్థిని అభినందించిన మంత్రి డోలా.. కలెక్టర్ అన్సారియా



అగ్నిన్యూస్,ఒంగోలు (జనవరి 12)

జాతీయస్థాయి యువజన ఉత్సవాల లో భాగంగా నిర్వహించిన వివిధ అంశాలలో ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ అంశంలో ఎకెవికె విద్యార్థి రవి శ్రీ శంకర్ రూపొందించిన లైట్ కమ్యూనికేషన్ రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించి జాతీయ స్థాయి పోటీలకు వెళ్లిన సంగతి తెలిసిందే. జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా లు ఎకెవికె విద్యార్థి రవి శ్రీ శంకర్ ను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన జిల్లాకు చెందిన ఆంధ్ర కేసరి జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చూపించడం చాలా గర్వకారణమని, ఇలాంటి నూతన ఆలోచనలు ప్రోత్సహించిన కళాశాల యాజమాన్యం, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ అధ్యక్షులు మండవ నాగేశ్వరరావు, కార్యదర్శి పల్లపు చెంచు రామయ్య, డిగ్రీ కాలేజి ప్రిన్సిపల్ కోలగట్ల వెంకటేశ్వరరెడ్డి,అధ్యాపకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పేద ప్రజలను అన్ని రకాలుగా ఆదుకుంటుంది

- మిని గోకుల్ షెడ్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల
- క్రికెట్ పోటీలు ప్రారంభించి, కొద్దిసేపు ఆడిన ఎమ్మెల్యే కందుల







అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి 12)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పేద ప్రజలను అన్ని రకాలుగా ఆదుకుంటుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం మండలంలోని దరిమడుగు గ్రామంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి ఆధ్వర్యంలో మిని గోకుల షెడ్డు ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో పేద ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మినీ గోకుల్ షెడ్ అంచనా విలువలు రెండు లక్షల ముప్పై వేల రూపాయలతో గోకుల షెడ్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని కూటమి ప్రభుత్వం పేద ప్రజలను అన్ని రకాలుగా ఆదుకుంటుందని ప్రతి ఒక్కరు కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. అనంతరం డిపిఎల్ దరిమడుగు ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. యువతను ఉద్దేశించి యువత క్రీడారంగంలో ముందుండాలని క్రికెట్ ఆడటం వలన మానసికంగా ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బట్టగిరి గౌతమి గోపాల్ రెడ్డి, ఎంపీటీసీ కవలకుంట్ల పేతురు, ఎంపీడీవో బి.శ్రీనివాస్, పంచాయతి కార్యదర్శి విజయలక్ష్మి, ఈసీ సుభద్ర, టెక్నికల్ అసిస్టెంట్ కాశి, గజ్జలకొండ పశు వైద్య అధికారి అశోక్ కుమార్ , టిడిపి నాయకులు మొద్దు వెంకటరెడ్డి, జవ్వాజి రామంజుల రెడ్డి , బొగ్గు శేఖరరెడ్డి, ముదిరెడ్డి అశోక్ రెడ్డి, జవ్వాజి మల్లికార్జున రెడ్డి, తొలిచూరి అల్లూరయ్య, బొడ్డు చిన్న పెద్దన్న, పి .ఎర్రయ్య, గుమ్మా నాగార్జున, ముప్వ కొండలు, నల్లారెడ్డి బ్రదర్స్ ,గోకుల్ షెడ్ల రైతులు, బత్తుల గంగరాజు, గుమ్మ వెంకటనారాయణ, చెవుల బాల శంకర్, జానపాడు రంగయ్య, శివ,బాలరాజు లు పెద్ద ఎత్తున యువకులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోన్ మ్యారో వ్యాధి తో బాధపడుతున్న కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్థి





అగ్నిన్యూస్,యర్రగొండపాలెం (జనవరి 12)

పుల్లల చెరువు మండలం ముటుకుల గ్రామానికి చెందిన గాడికొయ్య వెంకటేశ్వర్లు కుమారుడు ఏసుబాబు గత 2 నెలలనుండి బోన్ మ్యారో అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నాడు. ఆపరేషన్ చేయించుకోవాలంటే డబ్బులు లేక, ఆరోగ్యశ్రీకి అవకాశం లేక చావు బ్రతుకుల నడుమ నిమ్స్ (హైదారాబాద్)లో కొట్టుమిట్టాడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, ఏసుబాబును కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి పరిస్థితిని విచారించారు. అనంతరం కొంత ఆర్థిక సహాయం చేసి, పార్టీ అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మన పార్టీ కార్యకర్తను కాపాడుకునేందుకు పార్టీలోని నాయకులు, కార్యకర్తలు తలా ఒకచెయ్యి వేయాలని కోరారు. పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. పుల్లలచెరువు మండలంలోని నాయకులు, ఏసుబాబుకు అండగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్యే తాటిపర్తి వెంట పార్టీ మహిళా నేత,పార్టీ ప్రధాన కార్యదర్శి ఉడుముల శ్రీనివాసరెడ్డి సతీమణి ఉడుముల అరుణమ్మ,గోగిరెడ్డి రామాంజిరెడ్డి ఐటి వరం వైకాపా నాయకులు ఆళ్ల శ్రీకాంత్ రెడ్డి ,బందెల నరసింహ తదితరులున్నారు.

## కోడిపందాలు... పేకాట నిర్వహిస్తే

# కఠిన చర్యలు తప్పవు


### సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి సుబ్బారావు



అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి12)

సంక్రాంతి పండగను పురస్కరించుకొని మార్కాపురం సర్కిల్ పరిధిలో కోడి పందాలు,పేకాట వంటి జూదాలు నిర్వహించడం నిషేధమని, ఎవరైనా కోడి పందేలు, జూదాలు ఆడినా, ప్రోత్సహించినా మరియు సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు హెచ్చరించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయం క్రీడలు అయిన కబడ్డీ, కోకో, బ్యాట్మెంటన్, వాలీబాల్, ఫుట్ బాల్, క్రికెట్ మొదలగు క్రీడలు నిర్వహించుకోవాలని,పండగలను కుటుంబ సభ్యులతో ఆనందో త్సాహలతో జరుపుకోవాలని సూచించారు.పండగ రోజులలో కోడి పందేలు జరిగే వీలున్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు.ఈ సందర్భంగా సీఐ సుబ్బారావు మాట్లాడుతూ సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి సంక్రాంతి జరుపుకోవాలని, సాంప్రదాయ సంక్రాంతి క్రీడా పోటీలు ప్రజల్లో సహృద్భావ వాతావరణం పెంపొందిస్తాయన్నారు. ఎవరైనా మార్కాపురం సర్కిల్ పరిధిలో కోడి పందేలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చిన, జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదాలకు బానిసలై కేసుల్లో ఇరుక్కుపోయి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. ఉద్యోగాలు పొందే సమయములోపాస్ పోర్ట్ పొందే సమయాలలో ఈ కేసులు అడ్డంకిగా మారి యువత యొక్క జీవితాలు అధోగతి పాలవుతాయనే విషయాన్ని గుర్తుంచు కోవాలన్నారు.

## వైభవంగా గోదాదేవి కి నీరాటోత్సవం





అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి 12)

పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కోవెలలో ఆదివారం ఉదయం10 గంటలకు గోదా అమ్మ వారి కి అంగరంగ వైభవంగా నీరాటోత్సవం కార్యక్రమం జరిగింది. ఉదయం అమ్మవారి కి 28 వ రోజు పాశురాన్ని ఆండల్ గోష్టి మహిళా సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వారికీ నివేదించారు. అనంతరం గోదా అమ్మవారి కి పంచామృతాలతో ఆలయ అర్చకులు అభిషేకం గావించారు. ఈ కార్యక్రమంలో ఆండల్ గోష్టి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ అధ్యక్షులు టిపి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నిట్టూరి వెంకట రమేష్, కమిటీ సభ్యులు, భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

## మూత్ర విసర్జనకు పది రూపాయలు ఇవ్వాల్సిందే..!






అగ్నిన్యూస్, గిద్దలూరు (జనవరి 12)

గిద్దలూరు బస్టాండ్ ఆవరణలో మూత్ర విసర్జనకు రుసుము లేదు అని రాశారు. కానీ అధికారులు మాత్రం ఆచరణలో పెట్టడంలో విఫలమయ్యారు.అక్కడ ఉన్న టెండర్ దారులు మూత్ర విసర్జనకు 10 రూపాయలు ఇవ్వాల్సిందేనని అంటున్నారు. విచారణ కేంద్రంలో సంప్రదించి అక్కడ ఉన్న సిబ్బందికి తెలపగా ఆమె పేదరాలు అని చెప్పడం విడ్డూరంగా ఉందని పలువురు చర్చించుకుంటారు.ఇలా ఎంతమంది వద్ద పది రూపాయలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం పై ఆర్టీసీ అధికారులు స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు.


## బిజేపి ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం



అగ్నిన్యూస్, గిద్దలూరు (జనవరి 12) : పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం గిద్దలూరు పట్టణములో వివేకానంద కాలనీ లో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ భారత దేశ ఖ్యాతిని చికాగో నగరంలో వెలుగెత్తి చాటి చెప్పిన వివేకానంద జయంతి జరుపుకోవడం ఎంతో గర్వ కారణం అని చెప్పారు. అంతే కాకుండా దేశ పేరు ప్రతిష్టలు నలు మూలలు వ్యాప్తి చెందడానికి ప్రతి యువత కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కె చంద్ర మోహన్, పట్టణ బీజేపీ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ, రమేష్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## జాతి గర్వించదగ్గ మహనీయులు స్వామి వివేకానంద

### బీజేపీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



అగ్నిన్యూస్, మార్కాపురం (జనవరి 12)

భారతజాతీ గర్వించదగ్గ మహనీయులు స్వామి వివేకానంద అని, దేశమే కాక యావత్ ప్రపంచం ఆయన వ్యక్తిత్వానికి ఫిదా అయిందని, అలాంటి వ్యక్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకురాలు శాసనాల సరోజని మాట్లాడుతూ వివేకానంద జయంతిని, జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. యువత మంచి మార్గంలో నడిచి దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులుబొంతలకృష్ణ నరాల శ్రీనివాసరెడ్డి, ఎం చిన్నయ్య,షబానా, దేవిశెట్టి చంద్రశేఖర్, పాదర్తి ఆంజనేయులు ,సతీష్,మురళి,రంగారావు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు- సీఐ సురేష్



అగ్నిన్యూస్, గిద్దలూరు (జనవరి 12): సంక్రాంతి పండగను పురస్కరించుకొని గిద్దలూరు అర్బన్ పరిధిలో కోడి పందాలు,పేకాట వంటి జూదాలు నిర్వహించడం నిషేధమని, ఎవరైనా కోడి పందేలు, జూదాలు ఆడినా, ప్రోత్సహించినా,సాంప్రదాయ క్రీడలపేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని గిద్దలూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయం క్రీడలు కబడ్డీ, కోకో, బ్యాట్మెంటన్,వాలీబాల్, ఫుట్ బాల్, క్రికెట్ మొదలగు క్రీడలు నిర్వహించుకోవాలని, పండగలను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.

# తర్లుపాడు లో పూర్వ విద్యార్థుల కలయిక



అగ్నిన్యూస్,తర్లుపాడు(జనవరి12): మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2003-2004 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం గెట్ టూ గెదర్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా అపూర్వ విద్యార్థులకు పాఠాలు విద్యాబోధనలు నేర్పిన గురువులతో పాత జ్ఞాపకాలు స్మృతులు నెమరువెసుకుంటూ స్టడీ సమయం లో వేసుకున్న జోకులు,పాఠాలు బోరు కొట్టిన క్షణాలు తరగతి గదిలో చేసిన అల్లర్లు, నిద్రపోయిన క్షణాలు, గ్రౌండ్ లో ఆటల లో కొట్టుకున్న క్షణాలు, క్లాసులకు దుమ్మా కొట్టిన తీపి గుర్తులు, పరీక్షల ముందు రాత్రులు కంఠస్థం చేసిన మధుర క్షణాలు, మాస్టర్ల చేతిలో తిన్న బెత్తం దెబ్బలు, సమాధానం చెప్పకుంటే వేయించిన చెంపదెబ్బలు,పాత జ్ఞాపకాను నెమరు వేసుకొని ఆనంద కేళిలో తేలిపోయారు. ఆప్యాయంగా 21 సంవత్సరాల తరువాత కలిసిన శుభతరుణం లో ఒకరి నొకరు పలకరింపులతో క్లాస్ రూమ్ లలో అల్లరి చేస్తూ ఉపాధ్యాయ గురువులతో పాఠాలు చెప్పించుకుంటూ అలా మరల చిన్న తనంలోకి వెళ్లిపోయారు విద్యార్థులు.

# కాపు సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ..



శివసదనం నందు కాపు సంఘ క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న నాయకులు

అగ్నిన్యూస్,పెద్ద దోర్నాల (జనవరి 12): మండల కేంద్రం పెద్ద దోర్నాలలోని స్థానిక శివ సదనం ప్రాంగణమునందు మండల కాపు సంఘం నాయకులచే నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నాడు నిర్వహించారు. మండల గౌరవాధ్యక్షులు వేమా దాసయ్య మరియు మండల కాపు సంఘం అధ్యక్షులు కమ్మ వెంకటేశ్వర్లు( పెద్దపందు) ఈ యొక్క కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సంఘ గౌరవఅధ్యక్షులు వేమా దాసయ్య మాట్లాడుతూ గత ఐదు సంవత్సరములుగా క్యాలెండర్ ను ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా కాపు సంఘం ఆధ్వర్యంలో విడుదల చేస్తున్నామని అదేవిధంగా మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శ్రీశైలం వెల్లు యాత్రికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల అన్నింటికీ సంఘంలోని ప్రతి ఒక్కరు తమ యొక్క సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు జయప్రకాష్ నాయుడు, సుబ్బారావు, కేతి ఆంజనేయులు, గుర్రాల ప్రసాద్, అల్లూరి శ్రీనివాసులు, తదితర మండలం లోని అన్ని గ్రామాల కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు చేపట్టిన ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్



అగ్నిన్యూస్,కంభం (జనవరి 12): బేస్తవారిపేట మండలంలోని పందిళ్ళపల్లి టోల్ గేట్ వద్ద ఇతర రాష్ట్రాల మద్యం రవాణా గురించి అనధికార మద్యం రవాణా గురించి సంక్రాంతి పండుగ సందర్భంగా చేపట్టిన కార్యాచరణ లో భాగంగా ఈ ఎస్ టీ ఎఫ్ మార్కాపురం వారి సిబ్బందితో కలిసి కంభం ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్.కొండారెడ్డి వారి సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రోహిబిషన్ ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# కోడి పందాలు ఆడితే కఠిన చర్యలు తప్పవు






## కంభం ఎస్ఐ బి. నరసింహారావు

అగ్నిన్యూస్,కంభం (జనవరి 12): కంభం మండల పరిధిలో కోడి పందాలు, పేకాట, వంటి జూదాలు నిర్వహించడం పూర్తి నిషేధమని ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎవరైనా ఈ కార్యకలాపాలకు పాల్పడిన ప్రోత్సహించిన లేదా సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ సంప్రదాయాలకు ప్రతీక అని, మండల ప్రజలందరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ సంప్రదాయ ఆటలు కబడ్డీ, కోకో, బ్యాడ్మింటన్, తొక్కుడు బిళ్ళ, కుర్చీలాట, క్రికెట్, మరికొన్ని సంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యమిస్తూ సంక్రాంతి మూడు రోజులు ప్రతి కుటుంబం ఆనందంతో గడపాలని సూచించారు.కంభం మండల పరిధిలో కోడి పందాలు ఆడుటకు ఎవరైనా స్థలాలు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకొనబడతాయి అని సూచించారు. కంభం పట్టణంలో పేకాట ఆడటానికి, మద్యం సేవించడానికి లాడ్జిలలో రూములు కేటాయించిన లాడ్జి యాజమాన్యాలపై కేసులు నమోదు చేయబడతాయని సూచించారు. యువత ముఖ్యంగా అసాంఘిక కార్యక్రమాల వైపు వెళ్లిన వారి జీవితాలు నాశనమైపోతాయని చదువుకునే విద్యార్థుల పై కేసులు ఉన్న ఎడల భవిష్యత్తులో చాలా ప్రమాదకరమని సూచించారు.కంభం మండల పరిధిలో పూర్తిస్థాయి పోలీస్ నిఘ ఉంటుందని ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా తక్షణమే 100 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ వారి వాట్సాప్ నెంబర్ 9121102184 కు తక్షణమే సమాచారాన్ని పంపించవచ్చని సూచించారు. సంక్రాంతి పర్వదిన సందర్భంగా నిరంతరము పోలీస్ వారు అండగా ఉంటారని సూచించారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



అగ్నిన్యూస్,తర్లుపాడు (జనవరి 12): మండల కేంద్రం తర్లుపాడు గ్రామంలో గల హిందూ పాఠశాలలో వివేకానందుని జయంతి సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి. ఇతని పూర్వ నామం నరేంద్ర నాథ్ దత్తా. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు. హిందూ తత్వ చరిత్ర, భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి. రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఈర్ల వెంకటయ్య, కశెట్టి జగన్, జవ్వాజి విజయ భాస్కర్,పార్లపల్లి ప్రసాద్, షేక్ అక్బర్ వలి, బేదుదూరి పుల్లయ్య, భవనం రామకృష్ణ రెడ్డి, గోసు సుబ్బారావు,పెరుమాళ్ళ కోటిమోహన్, అప్పల సుబ్రహ్మణ్యం, మాదాల శంకరం పాల్గొన్నారు.

# యువతను ప్రోత్సహించడానికే టోర్నమెంటులు



## వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జనవరి 12): నియోజకవర్గంలో ఉన్న యువతను ప్రోత్సహించడానికి క్రికెట్ టోర్నమెంట్ ను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం స్థానిక ఏపీ గురుకుల పాఠశాలలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా టిపిఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా టోర్నమెంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు టోర్నమెంట్లో పాల్గొనవచ్చని ఆయన అన్నారు. తాము ఊహించిన దానికంటే 40 పైచిలుకు టీంలు నమోదు చేసుకొని ఉన్నారని తప్పనిసరిగా వేడుకలను నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. వీలైతే గురుకుల పాఠశాలతో పాటు అనువైన మరోచోట రెండవ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి మరి పోటీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా...?

## వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి,ఎమ్మెల్యే తాటిపర్తి ఎద్దేవా...!



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం (జనవరి 12): ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి అరాచక పాలన నడుస్తుందని ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్న రీతిలో కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ శతాబ్దాల రాజకీయ చరిత్ర కలిగిన రాష్ట్రంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేపడుతున్న అవినీతి అరాచక పాలనను ఏనాడు రాష్ట్ర ప్రజలు చూడలేదన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి మేము మద్దతిచ్చామా అంటూ ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 6,7 నెలల కాలంలోనే రాష్ట్రంలో అవినీతి అరాచకాలు ఎన్నడూ లేనంతగా పెరిగాయన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో హత్యా రాజకీయాలు సమస్యలపై ప్రశ్నించిన ప్రజలపై క్రిమినల్ కేసులు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరిన ప్రజలను ఆనగదొక్కటం ప్రస్తుతం కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరడం తప్పా అంటూ ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నియంత పాలన కొనసాగిస్తుందని నియంతృత్వ పాలన కొనసాగించిన ఏ ప్రభుత్వానికి భవిష్యత్తు ఉండదన్న విషయాన్ని వారు తెలుసుకోవాలి అన్నారు. ముఖ్యంగా చెప్పుకొనవలసింది దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేసిన ఘనత కేవలం కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు. మన పశ్చిమ ప్రాంతంలో గతంలో ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వెన్నుదన్నుగా నిలిచిందని కానీ ప్రస్తుతం ఎవరైనా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నమోదు చేసుకుంటే ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. సంతమాగులూరు వద్ద రోడ్డు ప్రమాదం జరిగితే తల్లికి బిడ్డకు భర్తకు ప్రమాదం జరిగితే మంగమూరు లక్ష్మీదేవి మృతిచెందగా వారిరువురు క్షతగాత్రులు ఇబ్బందులు పడుతున్నారు. చివరకు కుటుంబ సభ్యులు సైతం ప్రాణపాస్థితిలో గుంటూరు వైద్యశాలకు తరలించారు. వారిని ఆరోగ్యశ్రీ పథకం కింద చేర్చాలంటే అక్కడ..... ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందంటే ఏదైనా ఆకస్మిక ప్రాణాపాయం సంభవిస్తే వారి ప్రాణాలను కోల్పోవాల్సిన పరిస్థితి కూటమి ప్రభుత్వంలో జరుగుతుందన్నారు.. చివరకు అంబులెన్సు కూడా ఇవ్వలేని స్థితిలో ప్రస్తుత ప్రభుత్వం ఉందన్నారు. అడ్డగోలు హామీలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన పెద్ద బహుమతి ఆరోగ్యశ్రీని పక్కన పెట్టడమే అన్నారు. మండలంలోని ఒక బాధితుడు రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు వైద్య సదుపాయం కల్పించకపోవడంతో పక్క రాష్ట్రమైన తెలంగాణలో నిమ్స్ వైద్యశాలలో లక్షలు ఖర్చుచేసి చికిత్స పొందుతున్నాడు. నియోజకవర్గ పరిస్థితి ఎలా ఉందంటే స్థానికంగా ఉన్న కొందరు నాయకులు ఇంచార్జ్ ముడుపులు ఇస్తేనే అది వైద్య సదుపాయమైన ప్రాణాపాయమైన అన్న రీతిలో ప్రవర్తిస్తున్నారు. ముడుపులు చెల్లిస్తే ఏదైనా చేస్తాము లేని పక్షంలో నీతో మాకు పని లేదు అన్న రీతిలో ఆయన ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. గతంలో సైతం దివంగత రాజశేఖరరెడ్డి తో పాటు జగనన్న సైతం పరిపాలన కొనసాగించాలని కానీ ఇలా కక్షపూరిత రాజకీయాలు చేయడం కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 6 7 నెలల కాలంలోనే రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు. చివరకు నీరు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం చేరిందన్నారు. మండువేసవిలో నీరు ఇవ్వలేదంటే అదొక పద్ధతిని కానీ ఈ పరిస్థితుల్లో లేని నీరు ఇవ్వలేదంటే రానున్న రోజుల్లో నీరు ఇచ్చే పరిస్థితి ఈ ప్రభుత్వానికి ఉంటుందా అంటూ ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరు ఎలా ఉందంటే తిరుపతిలో అకృత్యాలు చివరకు అంబులెన్స్ లు సైతం రోడ్డు ప్రమాదాలు జరిగే దుస్థితి నెలకొని ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు వెంకన్న స్వామి శాపం కూటమి ప్రభుత్వానికి దక్కిందని ఆయన అన్నారు. అధికారం చేపట్టిన వెంటనే గత ప్రభుత్వం ఎటువంటి తప్పిదాలు చేయకుండా కూడా లడ్డూలలో పశువుల కొవ్వు అంటూ అసత్య ఆరోపణలు చేసిందని అందుకు తగిన విధంగానే సనాతన ధర్మం పేరిట మరో నాయకుడు తన నటనను ప్రజలకు చూపారన్నారు. అందుకే వెంకన్న స్వామి ఇలా కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను ప్రజలకు వివరించే రీతిలో శాపాన్ని తెలియజేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం త్వరలోనే చేసిన తప్పిదాలను ప్రజలకు వివరించే రోజు దగ్గరలోనే ఉందన్నారు. నియోజకవర్గంలో పరిస్థితి దారుణంగా ఉందని ఆయన విమర్శించారు. సాక్షాత్తు అదే పార్టీకి చెందిన వ్యక్తుల వద్ద నుండి ముడుపులు పుచ్చుకొనడానికి కూటమి నాయకులు ప్రయత్నిస్తున్నారంటే ఇక్కడ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ఎక్కడా ఎన్నడూ లేని విధంగా రేషన్ బియ్యం అమ్మకాలలో, ఇసుక, మట్టి కుంభకాణాలలో కూటమి నాయకులు అదే పార్టీకి చెందిన నాయకులను నాయకులను ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారంటే నియోజకవర్గ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఇటువంటి అవినీతి అరాచక పరిపాలన కొనసాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానికంగా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారికి సైతం ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, ఒంగోలు మూర్తి రెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, ఏకుల ముసలారెడ్డి, షేక్ వలి, ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

## హత్య కేసు లో ముద్దాయిల ను

# అరెస్ట్ చేసిన పోలీసులు

## వివరాలు వెల్లడించిన డియస్పీ నాగరాజు



అగ్నిన్యూస్,మార్కాపురం (జనవరి 12) : ఈనెల 9వ తేదీ సాయంత్రం కోమటికుంట వద్ద జరిగినది రోడ్డు ప్రమాదం కాదని, పథకం ప్రకారం చేసిన హత్య అని మార్కాపురం పోలీసులు పేర్కొన్నారు. టిప్పర్‌తో గుద్ది, స్కూటీపై వెలుతున్న రాదను చంపడంలో ముద్దాయిలుగా పెద్ద వెంకటేశ్వర్లు, చిన్న రమణయ్య,ఈర్నపాటి చిన్న వెంకటేశ్వర్లులుగా గుర్తించినట్లు తెలిపారు. ముద్దాయిలు చిన్న వెంకటేశ్వర్లు, వెంకట రమణయ్యలను ఆదివారం అదుపులోకి తీసుకున్నట్లు డియస్పీ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం మీడియా సమావేశంలో హత్యకు సంబందించిన విషయాలు వెల్లడించారు.

ఈ కేసులో పిర్యాది ఈర్నపాటి సుబ్బలక్ష్మమ్మ, సుమారు 30 సంవత్సరాల క్రితం మార్కాపురం మండలం, కె.కొత్తపల్లి గ్రామానికి చెందిన, ఈ కేసులో పరారీలో ఉన్న మూడవ ముద్దాయి ఈర్నపాటి పెద్ద వెంకటేశ్వర్లు తో వివాహమైంది. సుమారు 20 సంవత్సరాల క్రితం అనగా 2005 లో పిర్యాది వారి గ్రామానికే చెందిన తిప్పనబోయిన వెంకట నారాయణ అనునతనితో చనువు గా ఉందనే అనుమానంతో, 1 వ, 3 వ ముద్దాయిలు మరియు వారికి తెలిసిన మరొక ఇద్దరితో కలిసి వెంకట నారాయణను గొడ్డళ్ళతో నరికి చంపి, సుమారు 9 సంవత్సరములు జైలు శిక్ష అనుభవించి, 2019 సంవత్సరంలో జైలు నుంచి బయటికి వచ్చినట్లు డియస్పీ తెలిపారు. ఆతర్వాత కూడా ఫిర్యాది తన పద్ధతి మార్చుకోకుండా ఉన్నట్లు ముద్దాయిలు అనుమానముతో, కుటుంబ పరువు తీస్తున్నదని, ఆస్తి విషయం లో కూడా వారితో గొడవ పడుతూ ఉన్నదని పోలీసులు వివరించారు. కేసులు పెట్టి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నదనే కారణంతో, ఆమె భర్త పెద్ద వెంకటేశ్వర్లు అతని ఇద్దరు తమ్ముళ్ళు చిన్న వెంకటేశ్వర్లు, వెంకట రమణయ్య ఆమెను చంపాలనే ఉద్దేశంతో ఒక నేర పూరిత మైన కుట్ర పన్ని, వారి కుట్ర లో బాగంగా, టిప్పర్ తో గుద్దగా, సుబ్బలక్ష్మమ్మ మనువరాలు రాదా రోడ్ పై పడి చనిపోగా, సుబ్బలక్షమ్మ చనిపోకుండా కదలికలు చేస్తుండడంతో చిన్న వెంకటేశ్వర్లు టిప్పర్ దిగి, కర్ర తీసుకొని ఆమె పై హత్య ప్రయత్నం చేయబోయినట్లు పోలీసులు తెలిపారు. ఇంతలో రోడ్లో జనాలు రావడం గమనించిన చిన్న వెంకటేశ్వర్లు అక్కడినుండి పారిపోయినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనపై మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్ లో హత్య నేరం నమోదు కాగా, జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు, మార్కాపురం డియస్పీ నాగరాజు పర్యవేక్షణలో మార్కాపురం సీఐ సుబ్బారావు,మార్కాపురం ఎస్ఐ వారి సిబ్బంది బృందాలుగా ఏర్పడి, ముద్దాయిల కోసం గాలించినట్లు తెలిపారు. ఆదివారం మద్యాహ్నం పైన తెలిపిన ఇద్దరి ముద్దాయిలను ఎస్ఐ అదుపులోనికి తీసుకొని, విచారించగా, పెద్ద వెంకటేశ్వర్లు తన ఇద్దరి తమ్ముళ్ళతో కల్సి, ఎలాగైనా తన భార్య సుబ్బ లక్ష్మమ్మను చంపాలని ఒక పథకం ప్రకాంం నేరపూరిత మైన కుట్ర పన్ని, టిప్పర్ తో గుద్దించి సుబ్బ లక్ష్మమ్మను హత్య చేయబోయి, ఆమె మనువరాలు అయిన రాధను హత్య చేసినట్లు ఒప్పుకొన్నారని డియస్పీ వివరించారు. వారిలో చిన్న వెంకటేశ్వర్లు మరియు వెంకట రమణయ్య లను మద్యాహ్నం 2.15 గంటలకు అరెస్ట్ చేసినామని సోమవారం వారిని కోర్ట్ లో హాజరు పరుస్తామని తెలిపారు.

హత్యకేసును త్వరిత గతిన పురోగతిని చూపించి, హత్య జరిగిన రెండవ రోజే ముద్దాయిలను అరెస్ట్ చేయుటలో ప్రతిభ చూపిన మార్కాపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి నాగరాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సుబ్బారావు, మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అంకమ రావు మరియు సిబ్బంది ని జిల్లా ఎస్పీ దామోదర్ అభినందించినారు.

Printed, Published and owned by K.V.Ramanarao APTEL 0548\01\1997 SV Printers Markapur. (K.Rama Krishna . 9441533080|8309890844)